# ప్రమోషన్ పాలసీలో మరిన్ని క్లారిఫికేషన్లు ఇచ్చిన మేనేజ్‌మెంట్

## (ఉత్తర్వు నెం. 13-2/2010-టి.ఇ., తేది 6-1-2011)

| | | | |
|---|---|---|---|
| 1. | 31.3.2008 కంటే రెండవ అప్‌గ్రెడేషన్ పొందిన పక్షంలో, అరియర్స్ ఎప్పటి నుండి చెల్లించాలి? | 1. | ఎన్ఇపిపిలోని 3.2(ఎ) ప్రకారం మొదటి అప్‌గ్రెడేషన్ మాత్రమే 1.4.2008 వరకు నోషనల్‌గా వుంటుంది. రెండవ అప్‌గ్రెడేషన్ ఏ తేదీ నుండి వస్తుందో ఆ తేదీ నుండి అరియర్స్ చెల్లించాలి. ఈ చెల్లింపులు 1.4.2008 కంటే ముందు తేదీ వున్నా చెల్లించాలి. |
| 2. | ఒక ఉద్యోగి 1.10.2000 నుండి 30.9.2004 మధ్యలో రెండు ప్రమోషన్లు పొందితే అతని ప్రమోషన్లు ఎన్ఇపిపిలో ఎలా ఇవ్వాలి? | 2. | ఇటువంటి కేసులలో అప్‌గ్రెడేషన్ పొందిన పే స్కేలు సమానంగా వున్న పక్షంలో ఉద్యోగి పొందిన మొదటి ప్రమోషన్ తేదీని ఎన్ఇపిపి మొదటి ప్రమోషన్‌గా పరిగణించాలి. అయితే రెండవ ప్రమోషన్ పొందిన పే స్కేలు మొదటి ప్రమోషన్ పే స్కేలు కంటే తక్కువగా వున్న పక్షంలో రెండవ ప్రమోషన్ తేదీని ఎన్ఇపిపిలో మొదటి ప్రమోషన్‌గా పరిగ ణిస్తారు. |
| 3. | ఒక ఉద్యోగికి ఓటిబిపి/బిసిఆర్/ఎసిపి ప్రమోషన్ 1.10.2000-30.9.2004 మధ్యలో వచ్చి, 1.10.2004 తర్వాత పోస్ట్ బేస్డ్ ప్రమోషన్ వస్తే ఎన్ఇపిపిలో ప్రమోషన్స్ ఎలా వస్తాయి? | 3. | ఓటిబిపి/బిసిఆర్/ఎసిపిలలో 1.10.2000 నుండి 30.9.2004 మధ్యలో వచ్చిన ప్రమోషన్లని మొదటి ప్రమోషన్‌గా, 1.10.2004 తర్వాత వచ్చిన పోస్ట్ బేస్డ్ ప్రమోషన్‌ని రెండవ ప్రమోషన్‌గా పరిగణించాలి. |
| 4. | రూల్-38 ట్రాన్స్‌ఫర్‌లో స్కేలు మారినపుడు అతని ప్రమోషన్స్‌ని ఎలా నిర్ధారించాలి? | 4. | ఇటువంటి కేసులలో 1.10.2000 నాటికి ఉద్యోగికి ఏ పే స్కేలు వుందో ఆ పే స్కేలుని తరువాతి అప్‌గ్రెడేషన్ల కోసం ప్రాతిపదికగా తీసుకోవాలి. |
| 5. | స్క్రీనింగ్ కమిటీలు ఒక ఉద్యోగి యొక్క అప్‌గ్రెడేషన్ అక్టోబర్ నెల మొదటి తేదీ కాకుండా వేరే నెల అయినా సరే కూడా అప్‌గ్రెడేషన్ ఇవ్వవచ్చా? | 5. | నిర్ధారిత సంవత్సరాల సర్వీసు (4,7,8,8) పూర్తి అయిన తేదీ నుండి అప్‌గ్రెడేషన్ ఇచ్చే అధికారం స్క్రీనింగ్ కమిటీకి వుంటుంది. |
| 6. | ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఎసిపిలలో ప్రమోషన్ ఇవ్వడానికి ప్రస్తుతం వున్న డిపిసి విధానం కొనసాగుతుందా? | 6. | గతంలోని ప్రమోషన్ పాలసీలో (ఓటిబిపి/బిసిఆర్) కొనసాగే ఉద్యోగులకు వర్తించే డిపిసి విధానం కొనసాగుతుంది. |
| 7. | ఎన్ఇపిపిలో అప్‌గ్రెడేషన్ ఇవ్వటానికి ఉద్యోగి ప్రమోషన్ తేదీ నుండి గత 5 సం॥ల ఎసిఆర్‌లను పరిగణనలోనికి తీసుకోవాల్సి వుంది. ఒకవేళ ఎసిఆర్‌లలో మిస్సింగ్ పీరియడ్స్ వుంటే వాటిని ఎలా తీసుకోవాలి? | 7. | ఎన్ఇపిపిలోని 4(3) ప్రకారం ఉద్యోగికి అప్‌గ్రెడేషన్ ఇవ్వాల్సిన తేదీ నుండి గత 5 సం॥ల ఎసిఆర్‌లను పరిగణనలోకి తీసుకోవాలి. అయితే ఈ ఐదు సంవత్సరాల కాలంలోని ఎసిఆర్‌లలో ఏదైనా మిస్సింగ్ పీరియడ్స్ వుంటే, గతంలో డిపిసి విధానంలో ఎలాంటి రూల్సు అమలవుతున్నాయో అదే పద్ధతిని పాటించాలి. |

| | |
|---|---|
| 8. డిపిసి విధానంలో ప్రమోషన్ పొందిన ఉద్యోగులకు, డిపిసి మినిట్స్ లభ్యం కాని సమయంలో ఎన్ఇపిపిలో ప్రమోషన్ ఎప్పుడు ఇవ్వాలి. | 8. డిపిసి మినిట్స్ లభ్యంకాని ఉద్యోగుల విషయంలో ఉద్యోగికి ప్రమోషన్ లభించే తేదీ నుండి గత 5 సం॥ల ఎసిఆర్‌లను స్క్రీనింగ్ కమిటీ పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి వుంటుంది. |
| 9. ఎన్ఇపిపి ఉత్తర్వులు జారీ చేయబడటానికి ముందే గ్రేడ్-4 ప్రమోషన్ పొందిన ఉద్యోగులకు (ఎన్ఇ-II పే స్కేలు) ఆ ఉద్యోగి ఎన్ఇ-II ప్రమోషన్‌ను వదులుకుంటే 1.10.2004 నుండి ఎన్ఇ-II పే స్కేలు ఇవ్వవచ్చా? | 9. ఇవ్వవచ్చు. ఆ ఉద్యోగి ఎన్ఇ-10 నుండి ప్రమోషన్ పొందిన పక్షంలో పేరా-3(2)(ఎ) ప్రకారం 1.4.2008 నుండి అరియర్సు చెల్లించే పద్ధతిలో ప్రమోషన్ ఇవ్వవచ్చు. |
| 10. టిటిఏల పే స్కేలు, మరియు ఓటిబిపి వచ్చిన టెక్నీషియన్ లకు ఒకే స్కేలు 7100-200-10100 వుంది. ఎన్ఇపిపిలో వీరికి ప్రమోషన్ ఎలా ఇవ్వాలి? | 10. ఎన్ఇపిపిలోని పేరా (4) ప్రకారం పే స్కేలులోని ఎలాంటి అప్‌గ్రెడేషన్‌నైనా ప్రమోషన్‌గా పరిగణిస్తారు. పే స్కేలులో ఎలాంటి మార్పులేని సందర్భాలలో ప్రమోషన్‌ను ఎన్ఇపిపి లో అప్‌గ్రెడేషన్‌గా పరిగణించడం జరుగదు. |
| 11. 1.4.2008 నాటికి ఉద్యోగంలో వుండి ఆ తర్వాత ఎన్ఇపిపికి ఎలాంటి ఆప్షను ఇవ్వకుండా మరణించిన ఉద్యోగికి ఎన్ఇపిపి అమలు చేయవచ్చా? | 11. ఎన్ఇపిపి పేరా-5.1 ప్రకారం ఆ ఉద్యోగి ఎన్ఇపిపికి ఆప్షను ఇచ్చినట్లుగానే పరిగణించి ఎన్ఇపిపి అమలుచేయాలి. |
| 12. ఒక ఉద్యోగి ఎన్ఇపిపి ఆప్షన్-I ఇచ్చి ఆప్షన్-II ఇవ్వకుండానే మరణించినట్లయితే అతనికి ఎన్ఇపిపిలో అప్‌గ్రెడేషన్ ఇవ్వవచ్చా? | 12. ఎన్ఇపిపి పేరా-6.4 ప్రకారం ఆ ఉద్యోగి గతంలోని ప్రమోషన్ విధానంలో పొందిన ప్రమోషన్‌ని మొదటి అప్ గ్రెడేషన్‌గా పరిగణించి, తదుపరి అప్‌గ్రెడేషన్ ఇవ్వవలసి వుంది. |
| 13. ఎవరైనా ఉద్యోగి జెటిఓ/జెఏఓగా ప్రమోషన్ పొంది వుంటే వారి ప్రమోషన్స్ ఎన్ఇపిపిలో ఎలా ఇవ్వాలి? | 13. 20.8.2010 నాటి 8&9 క్లారిఫికేషన్ల ప్రకారం జెఏఏ/జెటిఓ/ ఏ.ఎం./పి.ఏ ప్రమోషన్లు ఎన్ఇపిపి కిందకు రావు. |
| 14. ఎవరైనా ఉద్యోగి ఓటిబిపి/బిసిఆర్/ఎసిపి/గ్రేడ్-4లో ప్రమోషన్ పొంది, ఆ ప్రమోషన్ వదులుకొని, ఎన్ఇపిపిలో ఎసిపిలు సరిగా లేనందువల్ల ప్రమోషన్ పొందలేకపోతే ఆ ఉద్యోగికి ఎలా చేయాలి? | 14. ఎన్ఇపిపిలో ఎసిఆర్‌లు సరిగా లేనందువల్ల ఆ ఉద్యోగి ప్రమోషన్ పొందలేకపోతే, ఆ ఉద్యోగి ఎన్ఇపిపికి ఇచ్చిన ఆప్షన్ రద్దయినట్లు భావించి రివైజ్డ్ ఆప్షను తీసుకొని, గతంలో పొందిన ప్రమోషనే ఇస్తారు. ఆ ప్రమోషన్ పొందిన తేదీ నుండి ఎన్ఇపిపి ప్రకారం రెండవ ప్రమోషను ఇస్తారు. |
| 15. ఎవరైనా ఉద్యోగి ఓటిబిపి/బిసిఆర్/ఎసిపిలలో పొందిన ప్రమోషన్‌ను ఎన్ఇపిపిలో మొదటి అప్‌గ్రెడేషన్‌గా పరిగ ణించి ఆ తర్వాత రెండవ అప్‌గ్రెడేషన్ పొందని పక్షంలో ఎలా వ్యవహరించాలి? | 15. ఉద్యోగి ఎన్ఇపిపిలో రెండవ అప్‌గ్రెడేషన్ పొందలేని పక్షంలో, ఆ ఉద్యోగి నుండి మరో ఆప్షను తీసుకొని, గతంలోని ప్రమోషన్ విధానంలో మరో ప్రమోషన్ ఇస్తారు. |
| 16. ఎవరైనా ఉద్యోగి ఎన్ఇపిపిలో మొదటి అప్‌గ్రెడేషన్ పొంది, ఎన్ఇపిపిలో రెండవ అప్‌గ్రెడేషన్ పొందలేని పక్షంలో ఏం చేయాలి? | 16. ఈ విషయంలో ఎన్ఇపిపిలోని రెండవ అప్‌గ్రెడేషన్ ఆ ఉద్యోగి ఎప్పుడు ఎలిజిబిలిటీ అయితే అప్పుడు ఇవ్వాలి. |

17. ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్-4/ఎసిపిలలో మొదటి ప్రమోషన్ పొంది, ఆ ప్రమోషన్‌ను ఎన్ఇపిపిలో మొదటి ప్రమోషన్‌గా పరిగణించినపుడు రివైజ్డ్ పే ఫిక్సేషన్ చేయాలా?

17. లేదు. అవసరం లేదు. ఉద్యోగి బేసిక్‌ని రివైజ్డ్ పే ఫిక్సేషన్ చేయాల్సిన అవసరం లేదు.

18. ఎవరైనా ఉద్యోగి 3.2.2002న సీనియర్ టిఓఎగా రీస్ట్రక్చర్డ్ క్యాడర్‌లో ప్రమోషన్ పొంది, ఓటిబిపి/బిసిఆర్ ప్రమోషన్ 1.7.2010న పొంది ఎన్ఇపిపికి ఆప్షన్ ఇస్తే ఉద్యోగి రెండవ ప్రమోషన్ ఎలా ఇవ్వాలి?

18. ఈ విషయంలో ఉద్యోగి మొదటి అప్‌గ్రెడేషన్ పొందిన 3.2.2002 నుండి 7 సం॥ల తర్వాత అంటే 3.2.2009 నుండి రెండవ అప్‌గ్రెడేషన్ ఇవ్వాలి. ఎన్ఇపిపిలో రెండవ అప్‌గ్రెడేషన్ పొందిన తేదీ నుండి అరియర్సు చెల్లించాలి.

19. 1.4.2008 తర్వాత వాలంటరీ రిటైర్‌మెంటు తీసుకున్న వ్యక్తులకు ఎన్ఇపిపి అమలవుతుందా?

19. 1.4.2008 తర్వాత విఆర్ఎస్ తీసుకున్న వ్యక్తులకు ఎన్ఇపిపి వర్తిస్తుంది.

20. 1.4.2008 తర్వాత రిటైరైనా కంపల్సరీ రిటైర్‌మెంటు/ డిస్మిసల్ పొందిగా వారికి ఎన్ఇపిపిలో అప్‌గ్రెడేషన్ కల్పించ వచ్చా?

20. డిస్మిస్ అయిన/రిమూవ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి బెనిఫిట్స్ రావు. కానీ కంపల్సరీ రిటైర్‌మెంట్ పొందిన ఉద్యోగులకు ఎన్ఇపిపి బెనిఫిట్స్ వర్తిస్తాయి.

21. 1.4.2008 తర్వాత రిజైన్ చేసిన ఉద్యోగులకు ఎన్ఇపిపి వర్తిస్తుందా?

21. 1.4.2008 తర్వాత ఉద్యోగానికి రిజైన్ చేసిన ఉద్యోగులకు ఎన్ఇపిపి వర్తిస్తుంది.

22. మోడిఫైడ్ అస్యూర్డ్ కెరీర్ స్కీమ్ అమలయ్యే యుడిసిలు/ స్టెనోలకు ఎసిపి స్కీమ్‌లోనే ఉన్నామంటే దానిలోనే కొనసాగవచ్చా?

22. ఎన్ఇపిపిలోని 5.2 ప్రకారం యుడిసిలు స్టెనోలు 1.10.2000 నాటి ఎసిపి స్కీమ్‌లో మాత్రమే కొనసాగాలి.

23. ఎసిపి స్కీమ్‌లో యుడిసి/స్టెనోలకు 1/2nd ప్రమోషన్‌లో 9850-252-14600 స్కేలు ఇవ్వవచ్చా?

23. ఎన్ఇపిపిలోని పేరా-5(2) ప్రకారం యుడిసి స్టెనోలకు 2nd/ 1st ఎసిపి ప్రమోషన్లలో 7800-225-1117 స్టెనోలకు వారి 2nd ఎసిపి ప్రమోషన్‌లలో 8570-246- 12245 ఇవ్వాలి.

24. టిఎస్ఎం/కాజువల్ మజ్‌దూర్‌లుగా 30.9.2000 వాటికి వుండి 1.10.2000న బిఎస్ఎన్ఎల్‌లో ఆర్.ఎం.లు అయిన వారికి ప్రమోషన్ ఎప్పుడు ఇవ్వాలి?

24. టిఎస్ఎం/కాజువల్ మజ్దూర్‌లుగా వుండి బిఎస్ఎన్ఎల్‌చే నియామకం పొందినవారికి ఎన్ఇపిపి ప్రకారం 8 సం॥లకు ప్రమోషన్ ఇవ్వాలి.